

31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు : 8

## నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 1:** నర్సరీలో పెరుగుతున్న మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం నగరపాలిక ఆధ్వర్యంలో ఎల్ఎండీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా నీటిని అందిస్తూ ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నర్సరీ లో పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేయాలన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని సూచించారు. పండ్ల మొక్కలను ఉమెన్స్ కాలేజీలో.. ఇతర చోట్ల పలు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పెరిగిన మొక్కలను వృథా చేయకుండా తప్పనిసరిగా నాటించాలని పేర్కొన్నారు. వారి వెంట మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్, ఏఈ సల్మాన్ తదితరులు ఉన్నారు.

**స్థల పరిశీలన..**

మున్సిపల్ వాహనాలు నిలుపుదల కోసం కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్..మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ కు పలు సూచనలు చేశారు.

**పనులు వేగవంతం చేయాలి**

బాలసదన్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి సమీపంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ. రెండు కోట్లతో చేపట్టిన బాలసదన్ భవన నిర్మాణ పనులను నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తిచేసి భవనం అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట మున్సిపల్ ఈ ఈ సంజయ్ కుమార్, తదితరులు ఉన్నారు. -2లో

## హెల్పింగ్ హాండ్స్ వారికి అన్ని విధాల సహాయపడతా

**-పేదలకు నిత్యావసర సరుకులు అందజేయడం హర్షనీయం**

**-రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** హెల్పింగ్ హాండ్స్ వారు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో నేను సైతం భాగస్వామిగా మారతానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హాండ్స్ వారు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ వారు ఇప్పటివరకు 80 లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని అన్నారు. అలాగే గత శివరాత్రికి వందమందికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేయడం పేదవాని గుర్తించి వారికి అందజేయడం మంచి పరిణామం అని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అభాగ్యులకు సహాయ సహకారాలు అందించాలని వారి శ్రమ వృధా పోదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్యక్రమాలకు చే యువత ముందుండాలని హెల్పింగ్ హాండ్స్ వారికి ధన్యవాదాలు తెలుపడం జరుగుతుందని అన్నారు. చేసే కార్యక్రమాలు తమ దృష్టికి తీసుకురావాలని వాటికి సహాయ సహకారాలు అంది స్తానని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయ్యద్ అన్వర్, కోలేటి మారుతి మల్యాల రామ్ చరణ్ గౌడ్ డాక్టర్ పి విజయ్ కుమార్ ఇనగంటి రామారావు మత్స్యగిరి రాము కిషన్ రెడ్డి రంగు సత్యం ముస్తాక్ మురళీధర్ రావు ఎనగంటి శ్రావణ్ హెల్పింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**-సమస్యాత్మకమైన గ్రామాల్లో తరచూ సందర్శించి నిఘా ఉంచాలి**

**-విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలి**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**చురకలు విలేకరి, వెల్గటూర్, అక్టోబర్ 1:** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసాకల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు -2లో

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 1: విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా -2లో

## వీర్నపల్లి మండలంలోని ఎస్సీలకు తీవ్ర అన్యాయం

### బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 01:** వీర్నపల్లి మండలంలో వార్డు నుంచి ఎంపీటీసీల వరకు ఎస్సీలకు తీవ్ర అన్యాయమే జరిగిందని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బీరయ్య కు బుధవారం వినతి పత్రం అందించారు. ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయింపులు జరిపారో చెప్పాలని డిమాండ్ చేశాడు. ఇప్పటికైన ఏదైనా సాంకేతిక లోపం జరిగితే, లేదా అధికారుల నిర్లక్ష్యం జరిగితే వెంటనే సవరించి జాప్యం చేయకుండా వీర్నపల్లి మండలానికి ఒక్క ఎంపీటీసీ స్థానాన్ని మరియు వివిధ గ్రామాల్లో తప్పిదాలు జరిగిన చోట వార్డుల్లో ఎస్సీలకు చోటు కల్పించాలి అని విజ్ఞప్తి చేశాడు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పక్షాన ప్రజల్ని సంఘటితం చేసి బుద్ధి చెప్తుతామని హితవు పలికారు. ఆయన వెంట లింగంపల్లి శంకర్ ఉన్నారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 01:** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

**మొదటి పేజీ తరువాయి...**

**వాహనాలకు పూజ**

విజయదశమి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలో సబ్ స్టేషన్ వద్ద మున్సిపల్ రేకుల షెడ్డులో మున్సిపల్ వాహనాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.. అర్చకుల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్,మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**మొదటి పేజీ తరువాయి...** కార్యక్రమాల్లో డిఎస్పీ లు వెంకట రమణ,రఘు చందర్, రాములు, వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) అక్టోబర్ 1.** నిందితులను అరెస్టు చేసినట్లు గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివరాలు వెల్లడించారు. గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండరామాలయ సమీపం లోని సింగరేణి క్వార్టర్లో ఆర్ఎఫ్సీఎల్ అవుట్ సోర్సింగ్, ఫిజీషియన్ అసిస్టెంట్ అయినయశ్వంత్ పై ఈ సంవత్సరం జనవరి 7 న హత్యాయత్నం జరిగింది. ఇంటి వెనుకనుంచి ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో అతని గుర్తు తెలియని వ్యక్తులుతల, ముఖంపై దాడి చేశా రని అతని భార్య ప్రతిమ ఫిర్యాదు చేసింది. గోదావరిఖని ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో సీఐ ఇంద్రసేనారెడ్డి దర్యాపు బిను ప్రారంభించి క్రైం టీమ్ వివిధ కోణాల్లో విచారణ జ రిపి కుటుంబ సభ్యులు, బంధువులను విచారించారు. యశ్వంత్ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో నిందితుడి ముఖం రికార్డు కావడంతో దాని ఆధారంగా విచారణ చేప ట్టారు. ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతిని ఇంటి వద్ద అదుపులోకి తీసుకోని విచారించగా, నేరంలో పాలుపం చుకున్న మిగతా నిందితుల వివరాలను తెలిపాడు. నిందితుని సమాచారం మేరకు మిగతా వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్టు అనంతరం రిమాండ్కి తరలించడం జరుగుతుందని వన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సింగరేణి ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతి లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తున్న తన తల్లి కన్నం సంధ్యను యశ్వంత్ అసభ్య పదజాలతో దూషిం చడంతో ఆగ్రహంతో హత్య యత్నానికి పాల్పడి నట్లు సీఐ వివరించారు. నిందితుడు ఛత్రపతి, అతనికి సహకరించిన స్నేహితులు నల్లగుల ప్రసా ద్, అనవేని సాయి తేజలను అదుపులోకి తీసుకు న్నాడని, తల్లి సంధ్య పరారీలో ఉందని తెలిపారు. వారి వద్ద నుంచి కత్తి, 3 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకునేందుకు కృషిచేసిన క్రైమ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రమేష్, మధుకర్ శ్రీనివాస్లను సీఐ అభినందించారు.

# అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...** నిర్వహిస్తున్న సిబ్బంది వారి డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు, అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడక కలిగిన వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి సమాచారం అందించాలన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు ఉమా సాగర్, కృష్ణ సాగర్ రెడ్డి, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి



**చురకలు విలేకరి మల్యాల, అక్టోబర్ 1:** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ కొట్టి బీఆర్ఎస్ సత్తా చాటాలని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మల్యాల మండల కేంద్రంలో మండలంలోని, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి సర్కారు మాయమాటలు చెప్పి దొడ్డిదారిన అధికారాన్ని కైవసం చేసుకుని, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను బుట్ట దాఖలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇంటింటికి తెలియజేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఏ ఒక్క హామీని అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎంపిటిసి జడ్పిటిసి లతోపాటు సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందా మని అన్నారు.రాష్ట్ర ప్రజల్లో ఎక్కడ కూడా కేసీఆర్ వన్నె తగ్గలేదని, ఆయన పట్ల అమితమైన అభిమానం ప్రజల్లో చెక్కుచెదరకుండా ఉందన్నారు.దీన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపుని చ్చారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే నని దీన్ని ప్రతి కార్యకర్త గడపగడపకు వివరించాలని సూచించారు.పార్టీ అభ్య ర్థులను కలిసికట్టుగా ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరారు.

# కరీంనగర్ మహాశక్తి ఆలయంలో "శ్రీ"ధర హాసం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 1:** దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివి ధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం" వైపే నడిచాయి. 9 రోజులు...9 లక్షల మందికిపైగా భక్తులు మహాశక్తి అమ్మవార్లను దర్శించుకుని తరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిల్లలు, యువత ఆనందానికి హద్దుల్లే కుండా పోయాయి. నవరాత్రి ఉత్సవాల్లో రాత్రి పొద్దుపోయేదాకా అమ్మవార్ల



ఆలయంలోనే ఉత్సాహంగా గడుపుతూ దాండియా ఉత్సవాల్లో మునిగి తేలుతూ ఉత్సాహంగా చిందులేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావ రణంలో మనస్పూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌక ర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరు లకు భోజన, పూజా వసతులను కల్పిం చారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేశారు. భవానీ మాలాధారులు సహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పించారు. ప్రతి రోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేయడం కరీంనగర్ జిల్లా చరిత్రలో ఒక రికార్డుగా నిలిచిపోనుంది.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి





**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 1:** క్రీడలు స్నేహభావాన్ని పెంపోందిస్తాయని జగిత్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి జరుగుతున్న జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బుధవారం జరుగగా, జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్ టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దర్పణ్ టీం 80 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన స్ట్రీట్ బాయ్స్ టీం 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించి మ్యాచ్లో విజయం సాధించింది. విన్నర్, రన్నర్ టీంలకు కాంగ్రెస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, టీం స్పాన్సర్స్ ట్రోఫీలు అందించారు. టోర్నమెంట్లో గణేష్కు బెస్ట్ బ్యాట్స్మెన్ ట్రోఫీ, గుగ్గిళ్ల శ్రీనుకు బెస్ట్ బౌలర్గాట్రోఫీని, టోర్నమెంట్ మూడవస్థానంలో నిలిచిన సఫారీ స్ట్రైకర్స్, నాలగవ స్థానంలో నిలిచిన సన్ రైజర్స్ జగిత్యాల టీంలకు ట్రోఫీలను అందించారు. అనంతరం ఆడువాల లక్ష్మణ్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ పేరిట జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహించిన యాకుబ్ సోని, అబ్దుల్ హఫీజ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్లో పాల్గొన్న క్రికెట్ టీముల స్పాన్సర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మవారి దర్శనం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, అక్టోబర్ 1:** గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో పదో రోజు శ్రీ మహిషాసుర మర్థిని దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. నలుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన వడపప్పు పానకం, గారెలు సాయంత్రం పులిహోర, పాయసం, బెల్లం అన్నం నైవేద్యం సమర్పించారు. చిన్నారి చిట్టి తల్లులకు కౌమార పూజ, బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో పూజలు చేశారు. చిన్నారి ఆద్య భరతనాట్యం ఆకట్టుకుంది. శ్రీ దుర్గా దేవి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మన కుమార్ చిన్నారి ఆద్యకు సన్మానం చేసి, శ్రీ అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. సాయంత్రం కుంకుమార్చన పూజలు, అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చురకలు విలేకరి, మల్యాల, అక్టోబర్ 1:** మల్యాల మండలంలోని రామన్నపేట, నూకపల్లి గ్రామాల్లో బుధ వారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు, డీజే సౌండ్స్ మధ్య వేడుకలు జరుపుకున్నారు. అనంతరం సమీపం లోని ఎస్సారెస్పీ వరద కాలువ వరకు ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.



# స్వదేశీ స్వావలంబనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుంది

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (01):** రాజ్యాంగ విలువలు, స్వదేశీ,స్వావలంబనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని సామాజిక సమరసత వేదిక కళ మంచు కన్వీనర్ అప్పల ప్రసాద్ జి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసాద్ జి మాట్లాడు తూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్ధంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పని చేస్తుందని చెప్పారు. ఈ దేశ అఖండ తకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ



చేసిందన్నారు. 1925లో ప్రారం భమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖ లతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచం లోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వ యపరిచే



సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచిం చారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని వాక్యనించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సేవా ప్రముఖ్ ఆకు రాజేందర్,ముఖ్య అతిథి గుమ్మల్ల తిరుపతి ఖండగ్రామీణ వికాస్ ప్రముఖ్ పుప్పాల వెంకటేష్,ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ న్యావనంది నవీన్,ఉప మండల ప్రముఖ్ కొంపల్లి రాజయ్య ,సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, సున్నం సత్యం ,పెంట లింబాద్రి,రెడ్డవేన అజయ్ కుమార్, కోటగిరి అశోక్,ఎడిపెల్లి మురళి, గుజ్జె గంగాధర్, దోనికెన రాజేష్ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రోత్సవాలకు పిఎస్ఆర్ 55 వేల విరాళం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లిలో భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గానవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనుగోటీ శ్రీనివాసరావు రూ, 55 వేల విరాళం దుర్గమాత విగ్రహం కొనుగోలుకోసం అందజేశారు. భజరంగ్ దళ్ సభ్యులు దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపు కునేందుకు పిఎస్ఆర్ ను కలిసి సహకారం అందించాలని కోరగా 55



వేలుఅందజేసి హిందూధర్మ పరిరక్షణపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. మండలంలో తనవంతు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శ నాయకుడుగా నిలుస్తున్న పిఎస్ఆర్ తాము కోరిన వెంటనే అమ్మవారి విగ్రహ దాతగా నిలిచి విరాళం అందించినందుకు పైడిపల్లిగ్రామ భజరంగ్ దళ్ యూత్ సభ్యులు జక్కుల శేఖర్, ఉడుత మధు, రాజేష్,మహిళలు కృత్తతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యుజే,ఐజేయు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు నక్క లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచ్ గోపు పోచయ్య, జూపాక కిరణ్,బయ్య సాగర్, రాపాకమహేందర్, వకుళాభరణం సత్యం,లు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో.... ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జామూలాయే చంద మామ... అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు. ఉదయాన్నే లేచి



మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి సేకరించి తీసుకచ్చిన తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మ ను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ... అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి హరిత, పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన, వనజ తదితరులు సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ ఆడారు. అలాగే బుగ్గారం మండలం చిన్నపూర్, చందయ్యాపల్లె గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు.

## కోరుట్ల రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలి

**చురకలు విలేకరి, కోరుట్ల అక్టోబర్ 1:** కోరుట్ల రైల్వే స్టేషన్ అసౌకర్యాలను పరిష్కరించమని అఖిలపక్ష ప్రజాసం ఘాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు విన్నవించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జరిగిన సమావేశంలో నాయకు లు రైల్వే స్టేషన్లో సమస్యలను వివరిం చారు. తక్షణ స్పందించిన ఎమ్మెల్యే రైల్వే స్టేషన్ను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకో వాలని కోరారు. కల్లూరు రోడ్ నుండి రహదారి తెరవడం, విస్తృత పార్కింగ్ స్థలం ఏర్పాటుచేయడం, బొంబాయి, హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడ వంటి నగరాలకు రైళ్లు స్టాప్ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష, కమ్యూనిస్టు, బిఆర్ఎస్, సమాజ్వాద్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

### - ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 1:** కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి మరియు వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శు భాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత దీవెనతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### -రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1 :** దుర్గామాత దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు గురువారం కమాన్ పూర్ మండలం లోని పలు దుర్గామాత విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఇందులోకిష్టం పల్లె హనుమాన్ దేవాలయం, చత్రపతి శివాజీ యూత్, సుభాష్ యూత్, ఆదర్శనగర్ దుర్గామాతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయనను సముద్రాల వేణుగోపాల చారి మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించి ఆయనతో అర్చన చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. అమ్మవారి దీవెన ప్రజలందరిపై ఉండాలని పంటలు పుష్కలంగా పండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండపాల నిర్వహకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాత్రికేయుని మృతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సురేంద్రపాల్ (57) గుండెపోటుతో బుధవారం మృతిచెందారు. కుటుంబ స భ్యుల వివరాల ప్రకారం.. ఇంటి వద్దనే సురేంద్ర పాల్ ఒక్క సారిగా కుప్పకూలిపోయాడని, వెంటనే డిస్పెన్సరీ తరలి ంచగా ప్రథమ చికిత్స చేసిన అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా

### -ఆల్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో 35వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల అక్టోబర్ 1:** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 35 వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు, టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 12 మంది సీనియర్ సిటీజేన్స్ మిర్యాల రాజన్న పెంబట్ల,తోట రాజాకిషన్,మోతె మదన్ మోహన్ రావు,ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ కే.లావణ్య, ఎలమిల్ల సత్తయ్య,వావిలాల రమాకాంత్,మహమ్మద్ జాఫర్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ శ్రీనివాస్,కొక్కుల ఆంజనేయులు,బట్టు లక్ష్మన్ రాజులను మెమోంటోలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య,ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి,మహిళా జేఏసీ నాయకురాల్లు జలజ,కరుణ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త జయపాల్ రెడ్డి బర్త్ డే వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 1:** మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలు, పట్టణాలలో కొత్త జయపాల్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు, ఆయన అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

మైత్రి టవర్స్ బర్త్ డే

మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మైత్రి టవర్‌లో జయపాలన్న మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొత్త జయపాల్ రెడ్డి మున్ముందు మరిన్ని పదువులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినప్పటికి కొత్త జయపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కొత్త జయపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయపాలన్న మిత్రమండలి సభ్యులు, జయపాల్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంగపేట బర్త్ డే

గంగాధర మండలం మంగపేట గ్రామంలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో జయపాల్ రెడ్డి మిత్రమండలి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. వికలాంగులైన లింగాల లచ్చవ్వకు 5వేల రూపాయలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆడెపు మల్లేశంలకు మరో 5వేలు రూపాయలను గంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట నరేష్, మాజీ ఉప సర్పంచ్ కార్తీక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మిత్రమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారం

రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అగ్రహారం హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయురారోగ్యాలతో కలకాలం జీవించేలా ఆంజనేయ స్వామి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావుతోపాటు జయపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

మధురానగర్

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో కొత్త జయపాల్ రెడ్డి బర్త్ డే సెలెబ్రేషన్స్ వైభవంగా కొనసాగాయి. మధురానగర్ చౌరస్తాలో ఆయన అభిమానులు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు మండ్లపల్లి రమేష్, నాగారపు సత్యనారాయణ, రాసూరి సంజీవ్, పెంచాల మల్లేషం, మోతే శ్రీహరిరెడ్డి, సంకటి శ్రీనివాస్, గుంట ప్రసాద్, తడకమడ్ల దామోదర్ రెడ్డి, తిరుపతి, మేడి సుబ్బు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

బతికెపల్లి

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామంలో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీటీసీ క్యాస జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కొత్త జయపాల్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాస జైపాల్ రెడ్డితోపాటు మిత్రమండలి సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి

మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జయపాల్ రెడ్డి మిత్రమండలి సభ్యుడు గుర్రం లావణ్య-రాజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి మిత్రమండల్ సభ్యులు గుర్రం రాజిరెడ్డి-లావణ్య దంపతులు, మిత్ర మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ రావుపేట

కరీంనగర్ లోని రామడుగు మండలం గోపాల్ రావుపేటలో కొత్త జయపాల్ రెడ్డి బర్త్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. గోపాల్ రావుపేట కూఢలి వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం జయపాల్ రెడ్డి పేరిట అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోపాల్రావుపేట్ మిత్రమండలి సభ్యులు ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి, ముదిగంటి సంతోష్ రెడ్డి, నేరెళ్ల వెంకట్, నేరెళ్ల అంజయ్య, కంకణాల ప్రశాంత్ రెడ్డి, పిండి రాజిరెడ్డి, ముదిగంటి మధు, కర్ర కమలాకర్ రెడ్డి, ఎడవెల్లి సాత్విక్ రెడ్డి, పొన్నం శ్రీను, పొన్నం కర్ణాకర్, జాలి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గట్టుబుత్కూర్

కరీనగర్ జిల్లా గంగాధర మండలం గట్టుబుత్కూర్ లో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గట్టుబుత్కూర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మిత్రమండలి సభ్యుడు కాంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జయపాల్ రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ... ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజు, ప్రసాద్, రాజు, రిక్కి, శివ, ప్రభాకర్, మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, అక్టోబర్ 1:** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోనీ హనుమాన్ ఆలయంలో, కమాన్ పూర్ గ్రామంలో సుభాష్ నగర్ లో, కిష్టంపల్లె హనుమాన్ ఆలయం లో, బాపూజీ నగర్ లో, గుండారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో, రాజేందర్ నగర్ లో, కమాన్ పూర్ లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను సన్మానించారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం.సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు తోట రాజ్ కుమార్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ,పొట్ల సతీష్, పోలుదాసరి వినోద్, కొలిపాక శంకర్, అనవేన భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తిలతో పాటు నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1 :** ప్రభుత్వ నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఆర్ సి స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ నల్మాస్ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మెడికల్ ఏజెన్సీలు వివిధ రకాల కంపెనీల పేరుతో సరఫరా చేస్తున్న నాణ్యతలేని మందుల వల్ల సామాన్య ప్రజనికం ఇబ్బంది పడుతుందని అటువంటి మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎడి డ్రగ్స్ అధికారులు మామూళ్ల మత్తులో పడి ఇలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## ఏపీఎం సుదర్శన్ ను సన్మానించిన బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 01:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల ఏపిఎం సుదర్శన్ ను మర్యాద పూర్వకంగా కలిసి బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ శాలువాతో బుధవారం సన్మానించారు ఈ కార్యక్రమంలో సీసీ రమణ, సిబ్బంది రాజేందర్, లింగంపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి



**చురకలు విలేఖరి చిగురుమామిడి అక్టోబర్ 01 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో 50 సంవత్సరాలు అనే మహిళ అనుమానాస్పద మృతి, బంధువుల కథనం ప్రకారం, మృతురాలి నక్క లచ్చవ్వ భర్త ,నక్క కొమురయ్య కథనం ప్రకారం , ఇల్లు రిపేర్ ఉండటంతో మేం భవనంలో ఉంటున్నామని, నా భార్య లచ్చవ్వ, కరీంనగర్ వెళ్లి సెల్ ఫోన్ కొనుకొని రమ్మనదనీ ,వెళ్లి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చి ,నాయొక్క భార్య లచ్చవ్వ గురించి వెతికితే గ్రామంలో ఎక్కడ కనబడలేదని ,ఆయన అన్నారు. రాత్రి మళ్ళీ ఉదయం 3 గంటలకు తన సొంత ఇంటికి వచ్చి చూసేసరికి ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిందని ఆయన పోలీసులతో తెలిపాడు, భర్త , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కేసు నమోదు చేస్తూ, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వెంకటాపూర్ బిఆర్ఎస్ ఎంపీటీసీ అభ్యర్థిగా సాకలి దేవయ్య





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 01 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం ఎస్సీ జనరల్ కు కేటాయించిన స్థానం నుండి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా సాకలి దేవయ్య బిజెపి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా గడ్డం రవి అభ్యర్థిత్వాన్ని ఆయా పార్టీలు ఎట్టకేలకు అధిష్టాన వర్గం ఎంపిక చేసింది వెంకటాపూర్ ఎంపీటీసీ అభ్యర్థిగా మొదట గాజులపల్లి కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగే రాజు పేరును ఖరారు చేశారు, ఆయనకు పంచాయతీ రాజు చట్టం ప్రకారం ముగ్గురు పిల్లలు ఉండడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకొని చాకలి దేవయ్య అభ్యర్థిత్వాన్ని టిఆర్ఎస్ పార్టీ అధిష్టాన వర్గం టిఆర్ఎస్ పార్టీ అధిష్టాన వర్గం ఖరారు చేసింది ,బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి సాకలి దేవయ్య బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ప్రస్తుతం పనిచేస్తుండగా బిజెపి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గడ్డం రవి బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పేరును ఇంకా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఖరారు చేయలేదు, ఎంపీటీసీ అభ్యర్థుల కోసం ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నాల మల్లారెడ్డి, లు కసరత్తు చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా లేదా అనే విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సందిగ్ధంలో ఉండి ఎనిమిదో తారీఖున వెలుబడనున్న కోర్టు తీర్పుకోసం ఉత్కంఠంగా ఎదురు చూస్తుండగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలో మాత్రం ఏకంగా బిఆర్ఎస్ పార్టీ తరపున దేవయ్య బిజెపి పార్టీ తరపున గడ్డం రవి లు ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు,

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మంత్రి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** కమాన్ పూర్ మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గత నెల రోజుల క్రితం వాహనం నడిపే క్రమంలో అదుపుతప్పి పిల్లి శేఖర్ తో పాటు ఆయన భార్య ను వాహనాన్ని ఆవు వచ్చి ఢీకొట్టడంతో అదుపుతప్పి శేఖర్ దంపతులు కింద పడిపోయారు. దీంతో ఆయన కరీంనగర్ ఆసుపత్రిలో ఇటీవలే చికిత్స చేయించుకుని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు పెల్లి శేఖర్ కు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోల్పోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మహర్నవమి మహిషాసురమర్ధిని దేవీ అలంకారం -9వ రోజు భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1:** శ్లోఃఎః మహిషమస్తక నృత్తవినోదిని, స్ఫుటరణన్మణి నూపుర మేఖలా, జననరక్షణ మోక్షవి ధాయినీ, జయతి శుంభనిశుంభ నిషూదినీ నవ అవతారాల్లో 9 వ రోజు మహిషాసురమర్దిని ని మహోగ్రరూపంగా భావి స్తారు.మహిషాసురుని సంహ రించిన అశ్వయుజ శుద్ధ నవమిని 'మహర్నవమి' గా జరుపుకుంటారు. సింహ వాహనాన్ని అధిష్టించి ఆయుధాలను ధరించిన చండీ సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుంది, మహిషాసురమర్దిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయి, సర్వకార్యాల్లో విజయం సిద్ధిస్తుంది. దేవీ నవరాత్రులలో అత్యుగ్ర రూపము మహిషాసుర మర్ధినీ దేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్ధినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసినది. ధర్మ విజయమునకు సంకేతముగా ఆశ్వయుజ శుద్ధ నవమి రోజును మహర్నవమిగా భక్తులు ఉత్సవము జరుపుకుంటారు. సింహ వాహనమును అధీష్ఠించి ఆయుధములను ధరించిన అమ్మ సకల దేవతల అంశలతో మహాశక్తి రూపములో ఈ రోజు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడను సంహరించిన అమ్మను మహిషాసురమర్ధినీ దేవిగా పూజిస్తే శత్రుభయములు తొలగిపోయి సకల విజయములు కలుగుతాయి. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితము లభిస్తుంది.

## గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి




**చురకలు ప్రతినిధి చురకలు అక్టోబర్ 1** గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి అని మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి పరికిపండ్ల నరహరి అన్నారు. ఈ మేరకు గురువారం బసంత్ నగర్ లో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు ఈనెల 12న నిర్వహించే అవార్డుల కార్యక్రమానికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ నేడు గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తే వారు మంచి స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఎందరో జానపద మరియు సినీ గాయకులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చారని స్పష్టం చేశారు. సి నారాయణ రెడ్డి మన ఉమ్మడి జిల్లా చెందిన వారిని పేర్కొన్నారు. ఎందరో కళాకారులు గాయకులు మన ప్రాంతంలో ఉన్నారని వారిని ప్రోత్సహిస్తే వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. కళాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు అందజేయడం శుభపరిణామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లి రాజమౌళి ఐశివ ఆలయ ఫౌండేషన్ శ్యామ్ డిఓపి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ముందస్తు దసరా వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** కమాన్ పూర్ మండలంలో ముందస్తు దసరా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈనెల రెండున గాంధీ జయంతి ఉన్న సందర్భంగా ఒకరోజు ముందే దసరా జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరియు తెలంగాణ ప్రాంతంలో ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగల్లో దసరా పండుగ ఒకటి. గాంధీ జయంతి రావడంతో ఒకరోజు ముందే తమ ఇండ్లలో మేకలను కోసుకొని వంటకాలు చేసుకొని దసరా వేడుకలను నిర్వహించుకున్నారు.

# స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేనా?

**-బిసి రిజర్వేషన్ జిఓ కోర్టు తీర్పుపై ఉత్కంట**
**-గ్రామాల్లో ఆశావహుల చర్చోప చర్చలు**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 01:** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడో జారగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్,గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వాహనకు ఎట్టకేలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి నప్పటికీ, ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను పెంచు తూ జారిచేసిన ప్రత్యేక జీఓ పై కోర్టులోవాజ్యం దాఖలు కావడం ఈ నెల 8న కోర్టులో విచారణ జరుగనుండడంతో కోర్టునిర్ణయం ఎలావుంటుందో, ఎన్నికలు సజావుగా జరుగుతాయో లేదో ననే అనుమానాలుతలెత్తడంతో ఆశావహుల్లో ఉత్కంట వాతావ రణంచోటుచేసుకుంది. సెప్టెంబర్ 29 న, స్థానిక ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ విడుదల చేస్తూ, ఎంపీ టీసీ,జడ్పీటీసీఎన్నికలు ముందు జరిపేందుకు ఈనెల 8న కోర్టు విచారణ అనంతరం 9 న నోటి ఫికేషన్ ప్రకటించి ఆరోజునుండే నామినేషన్లు స్వీకరించేందుకు నిర్ణయించడంతో కోర్టు తీర్పు ఎలా ఉండబోతుందోననే అను మానంతోనే ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్న అభి ప్రాయం వ్యక్తం అవుతుంది. 50 శాతంరిజర్వేషన్లుమించరాదన్న జీఓ ను సవరించి శాసనసభలో తీర్మాణం చేసిగవర్నర్ ఆమోదం కోసం పంపినప్పటికిఆమోదించ క పోవడంతో ప్రభుత్వం ప్రత్యేక జిఓ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రిజర్వేషన్ స్థానాలను ప్రకటించి ఎన్నికలకు వెళ్లడంఈ జిఓ చట్ట వ్యతిరేకమ ని కోర్టుకు వెళ్ళగా విచారణ చేపట్టిన కోర్టు ఈనెల 8 కి వాయిదా వేసినప్పటికీ ఇప్పటికే స్థానికఎన్నికలుఈనెలలోగపూర్తి చేయాలనిఇదివరకే కోర్టుఆదేశం ఉన్నందున ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలుస్తుంది. బీసీ రిజర్వేషన్ల పెంపుతో చాలా మందిఆశావహులు పోటీచేయా లనుకున్న స్థానాల రిజర్వేషన్లు మారడం తో ఆశలుగల్లంతయ్యి నిరాశకు గురయ్యారు. ఇదిలా ఉండగా గవర్నర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు పెండింగులో ఉండగా ప్రభుత్వం చేసిన జిఓ చెల్లదని ఈ జిఓ కోర్టులో నిలబడదని కొంతమంది అంటుండగా గవర్నర్ వద్ద మూడు నెలలు బిల్లు పెండింగు లో ఉంటే ప్రభుత్వం ప్రత్యేక బిల్లు చేయవచ్చని ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఎన్నికలు సజావుగా నిర్వహిస్తా మని ప్రభుత్వప్రతినిధులుదీమా వ్యక్తం చేస్తున్నారు. బీసీరిజర్వేష న్లు కోర్టులోనిలబడకపోతే తిరిగి రిజర్వేషన్లు మారుతాయోమోన నే ఆశలోఆశావహులుఉన్నారు. ఏది ఏమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికి ఎన్నికలు జరుగుతాయో లేదోననే అను మానాలతో ఎన్నికల్లో పోటీచేసే ఆశావహుల్లోఉత్కంటనెలకొంది. ఇదిలావుంటే రాజకీయపార్టీలు, ఎన్నికల కమిషన్ మాత్రంఎన్నిక లకు సమాయత్తమౌతూ ముందుకు సాగుతుండడం విశేషం.

# బృందావన్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**చురకలు విలేకరి. బీర్ పూర్ అక్టోబర్ 01:** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని బృందావన్ కాలనీ మహిళలు బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు పిల్లలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో బతుకమ్మ బావి దగ్గర తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో.... ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాములాయే చందమామ... అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు. ఉదయాన్నే లేచి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి సేకరించి తీసుకచ్చిన తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మ ను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ... అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ ఆడారు. సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు.

### విజయదశమితో
# అందరికి విజయం చేకూరాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 1:** విజయదశమి (దసరా ) పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెడు పై మంచి సాధించి విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. సంకల్పం గొప్పదైతే విజయం తప్పక సిద్దిస్తుందనే భావనతో దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

### జిల్లా పరిధిలో
# సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 1:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

### అన్ని పురాణాలలో
# దేవి భాగవతం అత్యంత మహిమాన్వితం

**-బ్రహ్మ శ్రీ పాలెపు చంద్రశేఖర శాస్త్రి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1 :** విశ్వహిందూ పరిషత్ బజరంగ్దల్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంథని గాంధీ చౌక్ లోని మండపంలో ప్రవచన కర్త వేదమూర్తులైనటువంటి ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మ శ్రీ పాలెపు చంద్రశేఖర శాస్త్రి పాల్గొని ప్రవచనం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ,సహ కార్యదర్శి నామని నాగేష్ ప్రచార ప్రముఖ్ తూర్పాటి రాము, మఠ్ మందిర్ ప్రముఖ్ కొమురవెల్లి హరీష్ , ధర్మజాగరణ ప్రముఖ్ కనుకుంట్ల స్వామి , సత్సంగ్ ప్రముఖ్ మెడగొని రాజమౌళి , అవధాని మోహన్ శర్మ , భజరంగ్ దళ్ మంథని ప్రఖండ ప్రముఖ్ నరేడ్ల రాజేష్ సహ్ ప్రముఖ్ బోగే సందీప్, జంబోజు సాయి, లోకే రాధా కిషన్ , ఒల్లాల అశోక్, రాచకొండ నరేష్ అధిక సంఖ్యలో భక్తులు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుమాల, అక్కపల్లి ఎంపిటిసి బరిలో పసుల అరుణ కృష్ణ



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 01 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల, అక్కపల్లి ఎంపీటీసీ ఎస్సీ మహిళలకు కేటాయించిన రిజర్వుడు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెస్సీ, బీఈడీ చదివిన ఉన్నత విద్యావంతురాలు పసుల అరుణ కృష్ణ పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు, పసుల కృష్ణ కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ ఏజీపీగా కొనసాగుతున్నాడు. ఎస్సీ మహిళా రిజర్వేషన్ ఖరారు కావడంతో తన భార్యను అభ్యర్థిగా నిలబెట్టేందుకు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు,

# నాయకుని సతీమణిని పరామర్శించిన శ్రీధర్ బాబు



**చులకలు ప్రతినిధి కమాన్ పూర్, అక్టోబర్ 1:** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ సతీమణి రంగు శ్యామల గౌడ్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకొనడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం కోసం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ జి టు ఏరియాలో 110% బొగ్గు ఉత్పత్తి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** అర్జీ టు ఏరియాలో 2025 26 సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల వివరాలను తెలియజేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా వివరాలు తెలియజేశారు 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను %=+-××% ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 3396300 టన్నులకు గాను 3729675 టన్నులతో 110% బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగింది . అలాగే సెప్టెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 830000 టన్నులకు గాను



427485 టన్నులతో 52% బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగింది. అలాగే ఓవర్ బర్డ్ అని తొలగింపు లక్ష్యాలలో సెప్టెంబర్ మాసానికి గాను కేటాయించిన 3900000 క్యూబిక్ మీటర్ల కు గాను 3598056 క్యూబిక్ మీటర్ల తో 92 % అలాగే 2025 26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27550000 క్యూబిక్ మీటర్ల కు గాను 25958655 క్యూబిక్ మీటర్ల తో 94 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. ఈ మాసంలో అధిక వర్షాలు కారణంగా ఉత్పత్తి లక్ష్యాలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడడం వల్ల కొంతమేర వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మొదటి స్థానం లో ఉన్నామని అన్నారు ఈ విషయాన్ని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తూ ఈ సందర్భంగా ఆర్జీటు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అధికారులకు యూనియన్ నాయకులకు నా యొక్క అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు . రాబోయే రోజుల్లో మన ఏరియా కు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. అలాగే ఉద్యోగులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 01:** బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6



మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టీయు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి

**-బిజెపి సత్తా చాటి చెప్పాలి..**
**-కరీంనగర్ బిజెపి ముఖ్య నేతల సమావేశంలో స్టేట్ చీఫ్ రామచందర్ రావు వ్యాఖ్యలు..**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 01:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, అధికారంలో ఉండి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ వ్యవహారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున పార్లమెంటు కార్యాలయంలో జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, ప్రభారీలు, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి



సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. దేశాన్ని 60 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నేడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ మోది ప్రభుత్వమే చేస్తున్నవేనన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ప్రజలకు అర్థమైందని , ఆ రెండు పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు. దేశప్రజలంతా బిజెపి నరేంద్ర మోది నాయకత్వంపై నమ్మకం , విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, చీఫ్ స్పోక్స్ పర్సన్ ఎన్ వి సుభాష్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా పదాధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన మొదుంపల్లి మహేశ్వరిని సన్మానించిన సీపీ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 1 –** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో అత్యున్నత విజయాన్ని సాధించి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా ఎంపికైన కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరి (29) ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం అభినందించారు.కమీషనర్ కార్యాలయంలో సీపీని కలిసిన మహేశ్వరిని, సీపీ గౌష్ ఆలం శాలువాతో సత్కరించి, ఆమె అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఉన్నతమైన పోలీస్ అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మహేశ్వరి వెంట ఆమె తల్లి శంకరమ్మ తో పాటు శేఖర్, శివలింగం, కనకం శ్రీనివాస్, రాజేందర్ లు కూడా కమీషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన లిభ్రా సానియా

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1 :** మండల కేంద్రంలోని గడి మహోల్ కు చెందిన లిభ్రా సానియా ఎంబీబీఎస్ లో సీటు సాధించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి సాదిక్ భాషా( బాబా) కూతురు సీటు సాధించడంతో పలువురు అభినందించారు.వరంగల్ లోని



ప్రతిమా మెడికల్ కళాశాలలో సీటు సాధించిన స్థానిక శ్రీవాణి కళాశాల విద్యార్థిని లిభ్రా సానియాకు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ, శ్రీవాణి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి వరంగల్ ప్రతిమా మెడికల్ కళాశాలలో సీటు సాధించడం అభినందనీయమ న్నారు.కళాశాల ప్రిన్సిపాల్ బందారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్ లతోపాటు అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం.

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో నెల కొల్పిన దుర్గామాతను బుధ వారం రాత్రి నిమజ్జనం చేశారు. గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజేంద్రనగర్లో నెలకొల్పిన దుర్గామాతను 9 రోజులు గా నవరాత్రులు నిర్వహించి ఘనంగా పూజలు చేశారు. భక్తజన సందోహం మధ్య గుండారం గ్రామం లోని ప్రధాన పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. డోల్ వాయిద్యాల మధ్య అమ్మవారిని తీసుకువెళ్లి



గుండారం రిజర్వాయర్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు**
**-పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి, అక్టోబర్ -01:** సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఓపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి



సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది. జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

## కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారిగా ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,), అక్టోబర్ 01:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1.** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను బుధవారం రాత్రి నిమజ్జనం చేశారు. గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజేంద్రనగర్లో నెలకొల్పిన దుర్గామాతను 9 రోజులుగా నవరాత్రులు నిర్వహించి ఘనంగా పూజల చేశారు. భక్తజన సందోహం మధ్య గుండారం గ్రామంలోని ప్రధాన పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. డోల్ వాయిద్యాల మధ్య అమ్మవారిని తీసుకువెళ్లి గుండారం రిజర్వాయర్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయానికి రెండు కంప్యూటర్‌ల వితరణ

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 1. రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా రెండు కంప్యూటర్లను గ్రంధాలయానికి అందజేశారు.

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క ఆర్థిక సహాయంతో పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంధాలయమునకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం రెండు కంప్యూటర్స్ ను ఈ రోజు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్



రేకులపల్లి శశాంక మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంధాలయానికి అనేకమంది పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వచ్చి చదువుకుంటున్నారని వారికి ఇంటర్నెట్ ఆన్లైన్ ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించడం కొరకు రెండు కంప్యూటర్ లు బహూకరించినట్లు తెలిపారు. వీటిని నిరుద్యోగులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డోనార్ లయన్ రేకులపల్లి శశాంక తో పాటు గ్రంధాలయ%శీ% ఇంచార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ డివిఎస్ మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

**-విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ -01:** విజయదశమి (దసరా) సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలుపగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో



జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేజిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలుజిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలువిజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈపూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లుమధుకర్, యాదగిరి, సి.ఐ లు కృష్ణ,నాగేశ్వరావు,మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.